# ఆదిలాబాద్ వార్త

ఆదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,

సోమవారం 31 జులై 2023 — 8 పేజీలు




## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



మురికి నీటిని తొలగింపు చేస్తున్న డిప్యూటీ డీఎంహెచ్ఓ

**కెరమెరి, ప్రభాతవార్త :** సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ డీఎంహెచ్ సుధాకర్ నాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి తనిఖీ చేశారు.

2 లో..



బ్యాక్టీరియా వైరస్ ద్వారా సంక్రమిస్తున్న వ్యాధి

## వ్యాప్తి చెందుతున్న... కళ్లకలక

- ఎర్రగా మారుతున్న నేత్రాలు
- ఆందోళన వద్దంటున్న వైద్య నిపుణులు

**ప్రభాతవార్త, ఆదిలాబాద్**

మానవుల్లో అతి ముఖ్యమైన జ్ఞానేంద్రియం కన్ను. సర్వేంద్రియాం నయనం ప్రధానం అన్నారు. ముఖంలో రెండు వైపులా అమర్చబడిన నేత్రాలు కెమెరాల వలె పనిచేస్తాయి. కాంతిని గుర్తించి నేత్ర నరాల ద్వారా మెదడుకు సమాచారాన్ని అందించే అవయవం నేత్రం. కన్ను నిర్మాణంలో మూడు పొరలు ఉంటాయి. బయటి, మధ్య, లోపలి పొరలు ఉంటాయి. దీనినే రెటీనా అంటారు. కళ్లు మెదడుకు కిటికీల వంటివి. మెదడు కంటే ముందే ప్రమాదాన్ని పసిగట్టేవి కళ్లు అని పరిశోధనల్లో వెల్లడైంది. నేత్రాలు మానవులకు చాలా ప్రధానమైనందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. లేకపోతే మనిషి జీవితం అంధకారం అవుతుంది. అందుకే రాష్ట్ర ప్రభుత్వం కూడా రెండు విడతలుగా కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించి పరీక్షలు చేసి కళ్లద్దాలు ఉచితంగా అందజేసిన సంగతి తెలిసిందే. వారం రోజుల పాటు భారీ వర్షాలు కురవడంతో గ్రామాలన్నీ వరద ప్రవాహంతో నిండిపోయాయి.



## అందరికీ పోడు పట్టాలియ్యకుంటే ప్రభుత్వంపై.... పోరుబాటే

వివరాలు 2 లో..

- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 20శాతం మందికి మాత్రమే పోడు పట్టాలిచ్చిన రాష్ట్ర ప్రభుత్వం
- మిగతా 80శాతం మంది గిరిజనులకు పోడు పట్టాలియ్యకుండా అన్యాయం చేసింది.
- ఆదివాసి గిరిజనులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అణిచివేతను నిలిపి వేయాలి
- ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు బుర్సు పోచయ్య డిమాండ్



**బెల్లంపల్లి, ప్రభాతవార్త**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం కేవలం 20శాతం మంది గిరిజనులకు మాత్రమే పోడు పట్టాలిచ్చిందని మిగతా 80 శాతం మంది ఆదివాసి గిరిజనులకు తీరని అన్యాయం చేసిందని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు బుర్సు పోచయ్య తెలిపారు.

## ఏండ్లు గడుస్తున్నా దశమారని.. వంతెనలు

ఇబ్బందుల్లో ఆయా గ్రామాల ప్రజలు



- లోలెవల్ వంతెనలతో తప్పని తిప్పలు
- -పట్టించుకోని ప్రజాప్రతినిధులు

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:** వర్షాకాలంలో ఏటా చిన్నపాటి వర్షానికే రహదారులపై లోలెవల్ వంతెనలపై వరద నీరు పారడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. ఏటా ఈ సమస్య ఎదురవుతూ ప్రజలు ఇబ్బందులు పడుతున్నా పరిష్కరించేవారే లేరని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

2 లో..

## శుభ్రత లేని... తినుబండారాలు

పట్టించుకోని హోటల్స్ యాజమాన్యాలు



2లో...

**బోథ్, ప్రభాతవార్త:** వర్షాకాలం వచ్చిందంటే వివిధ అంటూ వ్యాధులు విష జ్వరాలు అనారోగ్యాల బారిన పడుతూ ఆస్పత్రుల చుట్టూ తిరుగుతూ చికిత్స కోసం ప్రజలు వేలకు వేలు ఖర్చు పెడుతూ సతమతమవుతు ఉంటారు. దీనికి తోడు పట్టణాల నుంచి గ్రామాలలో ఉండే హోటళ్ల వరకు శుభ్రత కరువైంది. వారు చేసే తిరుబండారాల నుంచి మొదలుకొని మనం తాగే మంచినీటి వరకు శుభ్రత లేకుండా పోయింది. వర్షాకాలంలో నేల ఇత్తడిగా బురదమయంగా ఉంటుంది. కురుస్తున్న వర్షపు నీరు సైడ్ డ్రైన్ లోంచి బయట వెళ్తుంది.

# అందరికీ పోడు పట్టాలియ్యకుంటే ప్రభుత్వంపై పోరు బాటే

బెల్లంపల్లి, ప్రభాతవార్త

**మొదటి పేజీ తరువాయి :** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం కేవలం 20శాతం మంది గిరిజనులకు మాత్రమే పోడు పట్టాలిచ్చిందని మిగతా 80 శాతం మంది ఆదివాసీ గిరిజనులకు తీరని అన్యాయం చేసిందని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు బుర్సు పోచయ్య తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం రీ సర్వే చేసి గిరిజనులందరికి పోడు పట్టాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివారం మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం చంద్రవెల్లి గ్రామంలో ఆదివాసి గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములను జిల్లా, మండల కమిటీ నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం స్థానిక బెల్లంపల్లి సమావేశంలో ఆయన ప్రసంగించారు. పోడు పట్టాలిచ్చామని గొప్పలు చెప్పుకుంటున్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఆ పార్టీకి అనుకూలంగా ఉన్న వ్యక్తులకు మాత్రమే పోటుపట్టాలిచ్చి మిగతా ఆదివాసీ గిరిజనులకు పోడు పట్టాలియ్యలేదని ఆయన ఆరోపించారు. బెల్లంపల్లి మండలం చంద్రవెల్లి గ్రామంలో 30 ఏళ్లగా పోడు



భూములను సాగు చేసుకుంటున్న ఆదివాసి గిరిజనులకు రెవెన్యూ అధికారులు ఎందుకు పట్టాలియ్యలేదని పోచన్న ప్రశ్నించారు. దేశంలో ఆదివాసి గిరిజనుల పై కేంద్ర ప్రభుత్వం తీవ్ర నిర్బంధాన్ని, అనిచివేతను అమలు పరుస్తుంద న్నారు. దేశంలో అటవీ ప్రాంతాల్లో ఉన్న ఖనిజ సంపదను బహుళ జాతి కార్పొరేట్ కంపెనీలకు దోచి పెట్టేందుకు క్రూరమైన చట్టాలను తీసుకు వస్తుందని అన్నారు. ఈ చట్టాలను కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. గిరిజనుల రాజ్యాంగ హక్కులను హరించేందుకు ఉమ్మడి సివిల్ కోడ్ చట్టాన్ని తెస్తుందని గిరిజనులు ఐక్యంగా ఈ చట్టాలను ప్రతి ఘటించాలని పిలుపు నిచ్చారు. ఈ సమా వేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి ఉయిక సంజీవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సోయం జంగు, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు మడావి వెంకటేష్, ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు గోడం గణేష్, జిల్లా ఉపాధ్యక్షులు కనుక రాజు, శ్యాం రావు, జిల్లా కార్యదర్శి ఆలం బాపు, మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెందూర్ పుష్ప రాణి, కొలావార్ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు కమ్మరి భీమన్న, జిల్లా ఉపాధ్యక్షుడు తుంగెడ కన్నయ్య, జిల్లా నాయకులు జంపం శ్రీనివాస్, సలాం వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యాప్తి చెందుతున్న కళ్ల కలక

ప్రభాతవార్త, ఆదిలాబాద్

**మొదటి పేజీ తరువాయి :** కళ్లు మెదడుకు కిటికీల వంటివి. మెదడు కంటే ముందే ప్రమాదాన్ని పసిగట్టేవి కళ్లు అని పరిశోధనల్లో వెల్లడైంది. నేత్రాలు మానవులకు చాలా ప్రధానమైనందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. లేకపోతే మనిషి జీవితం అంధకారం అవుతుంది. అందుకే రాష్ట్ర ప్రభుత్వ ం కూడా రెండు విడతలుగా కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించి పరీక్షలు చేసి కళ్లద్దాలు ఉచితంగా అందజేసిన సంగతి తెలిసిందే. వారం రోజుల పాటు భారీ వర్షాలు కురవడంతో గ్రామాలన్నీ వరద ప్రవా హంతో నిండిపోయాయి. ఇప్పుడిప్పుడే గ్రామాలు వరద నుండి తేరు కుంటు న్నాయి. ఈ నేపథ్యంలో అంటువ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నాయి. తగిన జాగ్రత్తలు తీసుకో వాలని వ్యాధులు ప్రబలకుండా చూడాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్, సీఎస్ శాంతి కుమారి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, ఉన్నతాధికారులు ఆదేశించారు. వైద్యాధికారులు, సిబ్బంది అప్రమత్తమవుతున్న తరుణంలో వాతావరణంలో మార్పు ఫలితంగా వయస్సుతో సంబంధం లేకుండా కళ్ల కలక వ్యాధి రాష్ట్ర వ్యాప్తంగా వ్యాపిస్తుంది. అంటు వ్యాధి కావడంతో ఒకరి నుండి మరొకరికి సోకుతుంది. రెండు, మూడు రోజులుగా కళ్ల కలక వ్యాధి బారిన పడే వారి సంఖ్య పెరుగుతుంది. దీంతో వైద్యాధికారులు, సిబ్బంది అప్రమత్తమై నివారణ చర్యలు చేపట్టారు. సూచనలు, సలహాలు, ఇస్తున్నారు. కళ్ల కలకతో నేత్రాలు ఎర్రగా మారడం, కళ్ల నుండి నీరు కారడం, కంటి రెప్పలు ఉబ్బడం, నిద్ర పోయినప్పుడు కళ్ల రెప్పలు అంటుకు పోవడం, పుసి రావడం, నొప్పి, దురద, మంట తదితర లక్షణాలు కనిపిస్తున్నాయి. ఈ క్రమంలో వెంటనే నేత్ర వైద్య నిపుణులను సంప్రదిస్తున్నారు. నివారణ చర్యల్లో



భాగంగా మందులను వాడుతున్నారు. సహజంగా కళ్ల కలక బ్యాక్టీరియా, వైరస్ ద్వారా సంక్రమిస్తుందని డాక్టర్లు అంటున్నారు. బా క్టీరియా ద్వారా సంక్రమిస్తే వారం రోజుల్లో తగ్గుతుందని, వైరస్ అయితే మూడు వారాల వరకు కళ్ల కలకతో బాధ పడాల్సి వస్తుందని పేరొ ్కంటు న్నారు. పిల్లలకు సోకితే మాత్రం అత్యంత జాగ్రత్తలు తీసుకో వాల్సిన అవసరం ఎంతైనా ఉందంటున్నారు. పరిసరాలలో కళ్ల కలకతో ఎవరైనా ఉంటే భౌతిక దూరం పాటించాలని, వారు వాడిన వస్తువులు తాకకూడదని ఒకవేళ వస్తువులను ముట్టుకున్నా చేతులను నీటితో శుభ్రంగా కడుక్కోవాలని, కళ్ల కలక ఉన్నట్లయితే కళ్లద్దాలు వాడడం మంచిదని డాక్టర్లు అంటున్నారు. యాంటీ బయాటిక్ ఐ డ్రాప్స్, లూబ్రికాటింగ్ ఐ డ్రాప్స్ అరుదైన పరిస్థితుల్లో పెయిన్ కిల్లర్స్ వాడితే కళ్ల కలక వ్యాధిని నివారించవచ్చంటున్నారు. కళ్లు తెరిచి ఉండడంతో దుమ్ము, ధూళి, వేడి, చలి, నీళ్లు ఏదైనా ప్రభావం చూపించవచ్చు. దీంతో ఇన్‌ఫెక్షన్ వచ్చే అవకాశం ఉంటుంది. దీనినే కళ్ల కలక అంటారు. దీనిని ఆంగ్లంలో మద్రాస్ ఐ అని అంటారు. కళ్ల కలక సాధారణ కంటి జబ్బు అయినప్పటికీ అదిలోనే నివారించుకోవాలి. పెద్దగా ఆందోళన చెందాల్సి న అవసరం లేదని, జాగ్రత్తలు పాటిస్తే అరికట్టవచ్చని డాక్టర్లు సూచిస్తున్నారు. రోజుకు 10-15 సార్లు చేతులు, కళ్లు శుభ్రం చేసుకోవాలి. కళ్లు నలపకూడదు. విశ్రాంతి తీసుకుంటే వారం రోజుల్లో పూర్తిగా తగ్గుతుందని, దృష్టికి హాని ఉండదని వైద్యులు భరోసా ఇస్తున్నారు. కొంత మేరకు అసౌకర్యంగా ఉన్నప్పటికీ నిర్లక్ష్యం చేయకుండా జాగ్రత్తలు తీసుకో వాలని సూచిస్తున్నారు. కేసులు పెరుగుతున్న నేపథ్యంలో వైద్య సిబ్బంది అప్రమత్తమై నివారణ చర్యలు చేపట్టడంలో నిమగ్నమైంది.

## శుభ్రత లేని
# తినుబండారాలు

బోథ్, ప్రభాతవార్త:

**మొదటి పేజీ తరువాయి:** వర్షాకాలం వచ్చిందంటే వివిధ అంటూ వ్యాధులు విష జ్వరాలు అనారోగ్యాల బారిన పడుతూ ఆస్పత్రుల చుట్టూ తిరుగుతూ చికిత్స కోసం ప్రజలు వేలకు వేలు ఖర్చు పెడుతూ సతమతమవుతు ఉంటారు. దీనికి తోడు పట్టణాల నుంచి గ్రామాలలో ఉండే హోటళ్ల వరకు శుభ్రత కరువైంది. వారు చేసే తిరుబండారాల నుంచి మొదలుకొని మంచి తాగే మంచినీటి వరకు శుభ్రత లేకుండా పోయింది. వర్షాకాలంలో నేల ఇతడిగా బురదమయంగా ఉంటుంది. కురుస్తున్న వర్షపు నీరు సైడ్ డ్రైన్ లోంచి బయట వెళ్తుంది. వర్షానికి కొట్టుకు వచ్చిన చెడు వ్యర్థాలపైనా వాలే ఈగల సైతం తినుబండారాలపై వాలడం జరుగుతుంది.దీంతో సరైన భద్రత లేఇన తినుబండారాలను హోటల్‌కి వచ్చే వారు భుజిస్తారు. అవి తిన్న జనం అనారోగ్యా బారిన పడి సతమతమవుతూ ఉంటారు. ఇందులో రోగాల బారిన పడే వారి సంఖ్యలో చిన్న పిల్లలే ఎక్కువ. వేసవి నుంచి మొదలుకొని వర్షాకాల శీతాకాలం ఇలా మూడు కాలాల వరకు మండలంలో ఏ ఒక్క హోటల్ యాజమానులు శుభ్రత పాటించకుండా వ్యవహరిస్తున్నారు. మన ఇండియాలో అమ్మతంగా భావించే తాగే టీ గ్లాస్ వరకు శుభ్రత కరువైంది. యాజమాన్యాలు సరైన శుభ్రత పాటించకుంటే అంటువ్యాధుల బారిన పాడే అవకాశాలు ఎక్కువ. ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న హోటల్స్ యజమాన్యంపై చర్యలు తీసుకొని ఫుడ్ ఇన్స్‌పెక్టర్ కనీసం ఇప్పటి వరకు తనిఖీలు నిర్వహిస్తూ జరిమానాలు విధించడం లైసెన్సులు రద్దు చేసిన దాఖలా ఆనవాళ్లు లేనట్లు కూడా తెలుస్తోంది. కనుక సంబంధిత అధికారులు శుభ్రత పాటించని హోటల్స్ ఇతర షాపులపై తనిఖీలు నిర్వహించి తగిన భద్రతలు పాటించే విధంగా చర్యలు తీసుకోవాలి. అయితేనే వర్షాకాలంలో ప్రబలే అంటువ్యాధులు అనారోగ్యాల బారిన పాడే అవకాశాల నుంచి తప్పించుకున్న వారు అవుతారు.

## సీజనల్ వ్యాధుల పట్ల
# అప్రమత్తంగా ఉండాలి

కెరమెరి, ప్రభాతవార్త :



**మొదటి పేజీ తరువాయి :** సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ డీఎంహెచ్ సుధాకర్ నాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి తనిఖీ చేశారు. కెరమెరి పీఎస్‌సి పరిధిలోని హెచ్‌డబ్ల్యూసి కోయగాం,కొలాంకొఠారి మరియు సాంగ్విలో డ్రై డే నిర్వహణ మరియు గ్రామ పారిశుధ్యం పనులను పరిశీలించి ఈ సీజన్‌లో వచ్చు సీజనల్ వ్యాధుల పట్ల ముందస్తు జాగ్రత్త చర్యల గురించి గ్రామాల్లో అవగాహన కల్పించి ప్రతీ రోజు డ్రై డే నిర్వహించాలని తెలిపారు. గత కొన్ని రోజులుగా వర్షం కురిసిన కారణంగా గ్రామాలోలన విపరీతంగా దోమలు వృద్ధి చెంది, మలేరియా, డెంగ్యూ మొదలగు వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వైద్య సిబ్బంది అందరూ సమయపాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని అన్ని ఆరోగ్య కార్యక్రమాల్లో ముందుండాలని సూచించారు.

## ఏండ్లు గడుస్తున్నా
# దశమారని వంతెనలు

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



**మొదటి పేజీ తరువాయి :** వర్షాకాలంలో ఏటా చిన్నపాటి వర్షానికే రహదారులపై లోలెవల్ వంతెనలపై వరద నీరు పారడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. ఏటా ఈ సమస్య ఎదురవుతూ ప్రజలు ఇబ్బందులు పడుతున్నా పరిష్కరించేవారే లేరని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దశాబ్దాల క్రితం నిర్మించిన లోలెవల్ వంతెనలు ప్రమాదకరంగా మారుతూ ప్రజా రవాణాకు తీవ్ర ఆటంకాలు ఏర్పడుతున్నా హై లెవల్ వంతెనల నిర్మాణాల ఊసెత్తడం లేదు.కొన్ని ప్రతిపాదనల దశలో ఉన్నా ఈ వర్షాకాలానికి కష్టాలు తీరేలా లేవు. అధిక వర్షాలతో వాగులూ, వంకలు పొంగి ఉధృతి పెరిగినప్పుడు తలమడుగు మండలంలోని పలు గ్రామాలకు రాకపోకలకు అగిపోతున్నాయి. గతంలో ఈ లోలెవల్ వంతెనపై అక్కడక్కడ లోందలు లోటకలు ఉండడం వల్ల తాత్కాలిక మరమ్మతులు చేసిన అవి కొన్ని సంవత్సరాలు కూడా ఆగలేవు. గతేడాది కురిసిన భారీ వర్షాలకు తాత్కాలికంగా వేసినటువంటి పైన బ్రిడ్జి ఒక పట్టాకు పట్టా వాగులో కలిసిపోయి కొంత మొత్తం లొందగా మారి ఆటోలకు బస్సులకు, టూవీలర్లకు వాహనదారులు తెగ ఇబ్బందులు పడుతున్నారు. ఆటోలలో ప్రయాణికులు ప్రయాణించేటప్పుడు అయితే తలమడుగు నుంచి ఆదిలాబాద్ వరకు రోడ్డు మంచిగున్న లోలెవల్ బ్రిడ్జిల వల్ల వాహనాలు స్పీడ్‌గా వస్తూ వస్తూ ఒక్కసారిగా ఇక్కడ తలమడుగు వాగు దగ్గర దిగిందంటే ప్రయాణికులు ఎక్కడపడతారో... ఎక్కడ ఆటోలు స్లిప్ అవుతాయో అన్న భయంతో ఆటో డ్రైవర్లు ప్రయాణిస్తున్నారు.. తలమడుగు మండలంలోని కొత్తూరు, దేవాపూర్, లింగి, ఆయా గ్రామాలో కూడా బ్రిడ్జిల వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈవంతెనలపై భారీ వంతెనలు మంజూరు చేయాలని ప్రతి ఎన్నికల్లో కోరుతున్నప్పటికీ హామీ ఇస్తున్న ప్రజాప్రజానిధులు, ఎన్నికల తర్వాత పట్టించుకోవడ లేదని, దీంతో ప్రతియేటా వర్షాకాలం కష్టాలు తప్పడం లేదని గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలు, విద్యార్థులు, వాహనదారులు అంటున్నారు. ఇప్పటికైనా ఈ మార్గంలోని రోడ్డుపై లోలెవల్ వంతెనల స్థానంలో భారీ వంతెనలు మంజూరు చేయాలని కోరుతున్నారు.

# బాసర మండలంలోని పలు గ్రామాలను సందర్శించిన రామారావు పటేల్

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

నిర్మల్ జిల్లా బాసర మండలంలోని లాబ్ధి, దోడాపూర్, టాక్లీ గ్రామాలను ఆదివారం రోజు తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు పవార్ రామారావు పాటిల్ సందర్శించారు. ఈ సందర్భంగా గత ఐదు రోజుల క్రితం కురిసిన భారీ వర్షాల మూలంగా గ్రామాల్లో భారీగా రోడ్లు కోతకుగురై, అలాగే పూర్తిగా పంటనష్టం జరిగిందని ఆయన తెలిపారు. టాక్లీ నుంచి దోడాపూర్, దోడాపూర్ నుంచి లాబ్ధి వరకు వెళ్లాలంటే గ్రామాల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. మూడు గ్రామాల్లో పంటనష్టం భారీగా జరిగిందని, లాబ్ధి నుంచి దోడాపూర్ వరకు కాలినడక ద్వారా పర్యటిస్తూ పాడైపోయిన రోడ్లను, తీవ్రంగా దెబ్బతిన్న పంటలను పరిశీలించడం జరిగిందని ఆయన తెలిపారు. భారీ వర్షాల మూలంగా టాక్లీ నుంచి లాబ్ధి వరకు వెళ్లాలంటే, టాక్లీ బ్రిడ్జి పూర్తిగా శిథిలావస్థకు చేరుకుందని, ఈ బ్రిడ్జిపై రాకపోకలు చేసేందుకు కూడా ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన



వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి 9 సంవత్సరాల నుంచి ఈ గ్రామాలను పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. భారీవర్షాలు పడి వారం రోజులు గడుస్తున్నా ఎమ్మెల్యేఈ గ్రామాలను సందర్శించకపోవడం చాలా దురదృష్టమని, వెంటనే ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక ఇచ్చి బాసర మండలంలో పాడైనటువంటి రోడ్లను బాగుచేసి అలాగే పంటనష్టపరిహారాన్ని సకాలంలో చెల్లించాలని రామారావు పాటిల్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బాసర మండలంలోని రైతాంగంతోపాటు అందరితో కలిసి ఆందోళన నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో లాబ్ధి, దోడాపూర్, బీజేపీ నాయకులు పీరాజిపటేల్, బందు పటేల్, వాగ్మారే విజయ్, మారుతిపటేల్, వెంకట్, శేషారావు పటేల్, ముధోల్ మండల బీజేపీ నాయకులు, తాటివార్ రమేష్, దథర్, శ్రీనివాస్, భూషణ్, సాయినాథ్ పాల్గొన్నారు.

# ప్రజల భద్రత, రక్షణ కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

**- భైంసా గ్రామీణ సీఐలు**

*కుభీర్, ప్రభాతవార్త :*

ప్రజల రక్షణ గురించి ప్రజల భద్రత భావం కల్పించడం కోసమేనని, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునే అవకాశం ఉంటుందని భైంసా రూరల్ సీఐలు నైలు అన్నారు. ఈ సందర్భంగా కాలనీలో ఎవరైనా కొత్త వ్యక్తులుగాని, నేరస్తులు గాని వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుస్తుందని నేర రహితంగా చేయాలనే ఉద్దేశం గురించి కమ్యూనిటి కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని వారన్నారు. అనతరం సిఐ మాట్లాడుతూ ప్రజలకు మేమున్నామని భరోసా , భద్రత కల్పించడం అదేవిధంగా ఎలాంటి అభద్రతా భావం లేకుండా ఉండేందుకు ప్రజలకు పోలీసులు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటారని, నేర నియంత్రణ, చేదనలో సీసీ కెమెరాల ద్వారా సులభతరం అవుతుందని అన్నారు. అలాగే ఎమర్జెన్సీ సమయంలోగాని, ఏమైన సమాచారం గాని పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ తనిఖీల్లో ఇళ్లను తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో సరైన ధృవపత్రాలు లేని 90 మోటారు సైకిళ్లు, ఒక ఆటో, ఒక ఫోర్ వీలర్ సీజ్ చేయడం



జరిగిందని వారు తెలిపారు. కాలనీలో వాహనాలు తనిఖీ చేసినప్పుడు చాలా వరకు రిజిస్ట్రేషన్ లేకుండా నెంబర్‌ప్లేట్స్ సరిగా లేకుండా ఉన్నాయన్నారు. ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా వారి వాహనాలకు రిజిస్ట్రేషన్, లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని తెలిపారు. ఎలాంటి పత్రాలు లేని వాహనాలు నడిపే వారిపై చట్టపరంగా చర్యలుల తీసుకుంటామని హెచ్చ రించారు. పాత వాహనాలు కొనేటప్పుడు వాటి డాక్యుమెంట్స్ చెక్‌చేసుకుని లేని వాహనాలను కొనుగోలు చేయవద్దని సూచించారు. మొబైల్ పోగొట్టుకుంటే అప్లై చేసుకునే విధానం, సైబర్ క్రైమ్స్, రైతులకు నకిలీ విత్తనాల గురించి పలు అంశాలు తెలపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భైంసా రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ నైలు, కుభీర్ ఎస్సై షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

# దెబ్బతిన్న ఇళ్లను, రోడ్లను పరిశీలించిన రమేష్ రాథోడ్

*ఖానాపూర్, ప్రభాతవార్త :*

ఖానాపూర్ పట్టణంలోని జెకె నగర్, రాజీవ్‌నగర్‌లలో వరద ప్రభావిత ప్రాంతాల్లో మాజీ ఎంపి బీజేపీ నేత రాథోడ్ రమేష్ పర్యటించారు. వరదల వలన దెబ్బతిన్న రోడ్లను, దెబ్బ తిన్న ఇండ్లను పరిశీలించారు. గత సంవత్సరం జరిగిన అనుభవాలను దృష్టిలో పెట్టుకోకపోవడం వలన మళ్లీ ఈ సంవత్సరం ఈ దుస్థితి తలెత్తిందని అన్నారు. మున్సిపాలిటీ పాలక వర్గం బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యపాలనకు ప్రజలకు వర్షాకాలంలో నరకం తప్పడం లేదని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతోనే ప్రజా ప్రతినిధులకు ప్రజలు బుద్ధి చెప్పాలని కోరారు. ఇకనైనా పట్టణంలో పరిస్థితి



మారకుంటే బీజేపీ ఆధ్వర్యంలో పోరాడతామని హెచ్చరించారు. కాలనీవాసులు వరద ప్రాంతాల పరిస్థితిని మాజీ ఎంపికి వివరించారు. ముంపుకు గురైన కాలనీల్లో త్వరగా పనులు పూర్తి అయ్యేలా శాశ్వత పరిష్కారం కొరకు తాను ఉన్నతాధికారులతో మాట్లాడి వీలైనంత తొందరగా సమస్యలను పరిష్కారం చేపిస్తానని, మాజీ ఎంపీ రాథోడ్ ప్రజలకు భరోసా ఇవ్వడంతో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. ఇట్టి కార్య క్రమంలో సీనియర్ నాయ కులు తోకల బుచ్చన్న, పట్టణ అధ్యక్షులు నాయిని సంతోష, బీజేపీ నాయ కులు దేశాయ్ రాము, పొల్సాని అనిల్‌రావు, దాదే మల్లయ్య, అంకం మహేంధర్, గడ్డం రవీంధర్, కిషన్, నాగరాజు, శ్రావణ్, వేణు, బీజేపీ కార్యకర్తలు, రాజీవ్‌నగర్, జేకె నగర్ నాయ కులు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొ న్నారు.

# దాతల సహకారంతో ఆలయాల అభివృద్ధి

**- అడెల్లి ఆలయ చైర్మెన్ ఐటి చందు**

*సారంగాపూర్, ప్రభాతవార్త :*

దాతల సహకారంతో ఆలయాల అభివృద్ధి జరుగుతుందని అడెల్లి ఆలయ కమిటి చైర్మెన్ ఐటి చందు అన్నారు. సారంగాపూర్ మండలంలో ప్రసిద్ధిగాంచిన అడెల్లి శ్రీ మహాపోచమ్మ ఆలయాన్ని మండలంలోని జామ్ గ్రామానికి చెందిన రామ్‌సాయికుమార్ సతీ సమేతంగా పోచమ్మ తల్లిని దర్శించుకుని ఆలయ అభివృద్ధి కోసం రూ.10 వేల నగదును ఆలయ కమిటి చైర్మెన్ ఐటి చందుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి శ్రీనివాస్ శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. విరాళంగా దాత సాయికుమార్ దంపతులను చైర్మెన్ చందు శాలువ కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జామ్ గ్రామ ఉప సర్పంచ్ కరిపె విలాస్, ఆలయ



సీనియర్ అసిస్టెంట్ రమణరావు, ఆలయ ధర్మకర్తలు పురుషోత్తంరావు, దేవాయి సిబ్బంది పాల్గొన్నారు.

## నిర్మల్ వార్త

# రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జి మాణిక్‌రావు థాక్రేను కలిసిన జిల్లా నాయకులు

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మాణిక్ రావు థాక్రే, ఏఐసిసి కార్యదర్శి విష్ణుసదన్‌ను నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, ఎంబడి రాజేశ్వర్‌లు ఆదివారం రోజు నిర్మల్ గంజాల్ టోల్‌ప్లాజా వద్ద మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా పలు విషయాలపై కొద్దిసేపు చర్చించారు. వారిని కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీనాయకులు మల్లారెడ్డి, ఆనంద్‌రావు పటేల్, దుర్గాభవాని, గోంగురాజు, దశరథ రాజేశ్వర్, ప్రశాంత్, ముక్త్యర్ తదితరులు ఉన్నారు.

# గుండె శస్త్ర చికిత్స చేసుకున్న వ్యక్తిని పరామర్శించిన రామారావు పాటిల్

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



కుంటాల మండలంలోని కల్లూర్ గ్రామానికి చెందిన గంగాధర్ పటేల్ ఇటీవల గుండె సంబంధిత శస్త్ర చికిత్స చేసుకుని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పవార్ రామారావు పాటిల్ పరామర్శించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన పూర్తిగా కోలుకోవాలని, తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వీరితోపాటు కుంటాల మండల వైస్ ఎంపిపి నవీన్, సీనియర్ నాయకులు వెంగళ్‌రావు, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి వెంకట్, దిగంబర్ పటేల్, (సోషల్ మీడియా), దత్తు పటేల్, దినేష్, లక్ష్మణ్, సురేష్ తదితరులు ఉన్నారు.

# కేజీవీల్స్‌కి పట్టీలు బిగించుకోవాలి

**- లేనియెడల చట్టపరమైన చర్యలు తప్పవు- ఎస్సై కృష్ణసాగర్‌రెడ్డి**

*సారంగాపూర్, ప్రభాతవార్త :*

ప్రతీ కేజీవీల్ ట్రాక్టర్‌కి పట్టీలు భిగించుకున్నాకే తారు రోడ్డుపై వెళ్లాలని, పట్టీలు లేకుండా తారు రోడ్లపై ప్రయాణించే ట్రాక్టర్లను సీజ్‌చేసి కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఆదివారం రోజున యాకర్‌పెల్లి గ్రామ ట్రాక్టర్‌కు



పట్టీలు భిగించారు. అందరూ ఇలాగే ఏర్పాటు చేసుకోవాలని, పోలీసు సిబ్బంది పట్టుకుంటే జరిమానాతో పాటు కేసులు నమోదు చేస్తామని ఎస్సై కృష్ణసాగర్‌రెడ్డి తెలిపారు.

# మనువాదులు నుంచి భారతదేశాన్ని రక్షించుకుందాం

**మందమర్రి, ప్రభాతవార్త**



భారత్ బచావో కార్యక్రమంలో భాగంగా మందమర్రి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వివిధ కుల సంఘ నాయకులు, మేధావులు, పత్రిక విలేకరులు మైనార్టీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాదె ఇన్నయ్య మాట్లాడుతూ భారతదేశమును మనువాదుల నుంచి కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. అసలు భారతదేశంలో హిందువులు అంటే ఎవరు దళితు అగ్రకులంకు చెందినవారు. బ్రాహ్మణుల, హిందువులలో దళితులు ఉన్నట్లయితే వారికి ఆలయాలకు ప్రవేశం ఎందుకు లేదు కులాన్ని బట్టి మతం ఉంటుంది మనువాదులు భారతదేశ చరిత్రను భారత రాజ్యాంగాన్ని మార్చేందుకు ప్రయత్నిస్తున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇప్పటికైనా ప్రజలు మేధావులు మనువాదులు చర్యలను అడ్డుకోనట్లయితే భవిష్యత్తులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులను కోల్పోవాల్సి వస్తుందని అన్నారు. మనువాదులు పాశ్చాత సంస్కృతిని ప్రజల పైన ఒక దాని తర్వాత ఒకటి ప్రయో గిస్తున్నా రని అన్నారు. దేశ సంపదను బిజేపి ప్రభు త్వం ఒకరిద్దరి చేతుల్లో కేంద్రీ కృతం చేస్తుందని దాని వలన ప్రజల్లో ఆర్థిక అసమానతలు విపరీతంగా పెరిగాయని మనువాదులు రానున్న రోజుల్లో వ్యాపారాలు ఉద్యో గాలలో మత ప్రాతిపదికన రిజర్వేషన్ కల్పించే విధంగా రాజ్యాం గాన్ని మారుస్తున్నారని దేశంలో రిజర్వేషన్ తొలగించి మత రిజర్వేషన్లు తీసుకొచ్చే విధంగా ప్రణాళికలు రూపొందిం చారని ఈ సందర్భంగా ఆయన అన్నారు. బిజేపి ప్రభుత్వం మణిపూర్ రాష్ట్రంలో ప్రైవేట్ సైన్యం ఏర్పాటు చేసి వారికి ఆయుధాలను అందించి మారణ హోమం చేయిస్తుందని కాబట్టి ప్రజలు వచ్చే ఎన్నికల్లో మనువాదులను మను వాదులకు సపోర్టు చేసే నాయకులకు ఓటు ద్వారా సరైన బుద్ధి చెప్పాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు మేధావులు కుల సంఘ ప్రతినిధులు ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## బెల్లంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండాను ఎగరవేయడం ఖాయం

**-బెల్లంపల్లి నియోజకవర్గ టికెట్టు స్థానికులకే ఇవ్వాలి**

**-కాంగ్రెస్ రాష్ట్ర మహిళా సెక్రటరీ భవాని**

బెల్లంపల్లి, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర మహిళా సెక్రటరీ భవాని చొప్పదండి తెలంగాణ పిసిసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి నివాసంలో రేవంత్ రెడ్డిని కలిసి బెల్లంపల్లి నియోజకవర్గ కోసం మాట్లాడడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ధ్యేయంగా కష్టపడ్డ వారిని గుర్తించి స్థానికంగా ఉన్న వారిని గుర్తించి న్యాయం చేయాలని వారికి టికెట్ ఇవ్వాలని ఆమె కోరారు. ఏది ఏమైనా ఈసారి వెల్లంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తామని అభ్యర్థిని గెలిపిస్తామని ఆమె శపథం చేశారు. బిఆర్ఎస్, బిజేపి పార్టీని పాతాళానికి తొక్కడమే కాంగ్రెస్ ధ్యేయం ఆమె వివరించడం జరిగింది. ఏది ఏమైనా అందరూ కలిసి పార్టీని గెలిపించడమే లక్ష్యంగా పెట్టుకోండి కష్టపడ్డ వారికి ఖచ్చితంగా న్యాయం జరుగుతుంది అని పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి మాట ఇవ్వడం జరిగింది అన్నారు.

## గ్రామపంచాయతీ సిబ్బంది సమ్మెకు మద్దతు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

కడెం, ప్రభాతవార్త :



గత 26 రోజులుగా తాము డిమాండ్ల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బదిని ఏఐసిసి రీసెర్చ్ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర కో ఆర్డినేటర్ వినోద్‌నాయక్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వినోద్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రం అంత సమ్మెలతో జళకళలాడుతుందని, బంగారు తెలంగాణ కాస్తా సమ్మెల తెలంగాణగా మారిందని అన్నారు. గ్రామ పంచాయతీ సిబ్బందిల డిమాండ్లు ఏదైతే ఉన్నాయో మల్టీ పర్పస్ విధానం రద్దు చేయడం, వేతనం పెంచడం వెంటనే చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒకవేళ డిమాండ్లు నెరవేర్చని యెడల కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక నెరవేరుస్తామని హామీనిచ్చారు. అనంతరం కార్మికులకు భోజనాలు ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మల్లేష్ యాదవ్, ముస్కు రాజు, సలీం, భూషణ్, రహీం, బబ్లు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను పరిశీలించిన మాజీ జిల్లా పరిషత్ చైర్మెన్

లోకేశ్వరం, ప్రభాతవార్త :



లోకేశ్వరం మండల కేంద్రం నుంచి పెండ్‌పల్లి వరకు ఉన్నటువంటి రహదారి అధికంగా కురిసిన వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్డును, పుస్పూర్ గ్రామంలో వర్షం కారణంగా దెబ్బతిన్నటువంటి పంటపొలాలను మాజీ జిల్లా పరిషత్ చైర్మెన్ లోలం శ్యాంసుందర్ ఆదివారం రోజు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలకు నష్టపోయిన పంటలకు పరిహారం అందేలా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మెన్ రత్నాకర్‌రావు, బీఆర్ఎస్ మండల కన్వీనర్ కరిపె శ్యామ్ సుందర్, సర్పంచ్‌లు, నర్సింగ్‌రావు, కపిల్, ముత్తన్న, ఎంపిటిసి సాయరెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ సుధీర్‌రెడ్డి, బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ బండి ప్రశాంత్, బీఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు దిగంబర్, నాయకులు సుధాకర్‌రెడ్డి, సాయరెడ్డి, మోహన్‌రెడ్డి, లాలు, రంజిత్‌రెడ్డి, లింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం అందించాలి

**- బీజేపీ సీనియర్ నాయకులు ఎన్నిల నాగేందర్, మైనార్టీ నాయకులు జావిద్‌ఖాన్**

కుభీర్, ప్రభాతవార్త :

ఇటీవల కురిసిన భారీ వర్షానికి దెబ్బతిన్న పంటలను క్షేత్రస్థాయిలో సర్వేచేసి నష్టపరిహారం చెల్లించాలని బీజేపీ సీనియర్ నాయకులు ఎన్నిల నాగేంధర్, మైనార్టీ నాయకులు జావిద్‌ఖాన్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివానం విలేకర్ల సమావేశం ఏర్పాటుచేసి మాట్లాడారు. భారీగా కురిసిన వర్షంతో మండలంలోని వేల ఎకరాలలో పంటనష్టం జరిగింది. నష్టపోయిన పంటలను పరిశీలించి వెంటనే ఎకరానికి 20 వేల రూపాయలు చెల్లించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతీ సంవత్సరం అతివృష్టి, అనావృష్టితో రైతులు నష్టపోతూనే ఉన్నారు. అయినా ప్రభుత్వం రైతులకు ఆదుకున్న పాపానపోలేదని మండిపడ్డారు. దీనికి తోడు నకిలీ విత్తనాలతో కూడా రైతులు నష్టపోతూనే ఉన్నారు. ప్రస్తుతం భారీ వర్షంతో వేల ఎకరాలలో నష్టం జరిగింది. సంబంధిత అధికారులు కూడా క్షేత్రస్థాయిలో నష్టపోయిన పంటలను సర్వే చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి రైతులను వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు.



# మంచిర్యాల వార్త

## రామచంద్రారెడ్డి సంతాప సభలో బెల్లంపల్లి కాంగ్రెస్ నాయకులు

బెల్లంపల్లి, ప్రభాతవార్త



నిస్వార్థపరుడు రాజకీయాలకి అతీఅతమైన నాయకుడు పేద ప్రజానీకానికి సేవ చేసినటువంటి మహానీయుడు కాంగ్రెస్ వాది ఆదిలాబాద్ మాజీ డి.సి.సి అధ్యక్షులు మాజీ మంత్రివర్యులు చిలుకూరి రామచంద్రారెడ్డి సంతాప సభ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన బెల్లంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నాతరి స్వామి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షులు తొంగల మల్లేష్, సిలువేరు సతీష్, ఎండి అఫ్జల్, బండి లక్ష్మణ్, వెంకట్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులను రాష్ట్ర ప్రభుత్వ ఆదుకోవాలి

బెల్లంపల్లి, ప్రభాతవార్త

రాష్ట్రంలో 15 రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పనులు లేక రెక్కాడితే కానీ డొక్కాడని భవన నిర్మాణ కార్మికులు పస్తులతో కాలం వెల్లదిస్తున్నారు. కావున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రతి కార్మికునికి 5వేల రూపాయలు చొప్పున సహాయం చేయాలని బెల్లంపల్లి ఏరియా తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం(ఏఐటీయూసీ) కోరుతుంది. ఆ నిధులను తెలంగాణ ప్రభుత్వం కార్మిక సంక్షేమ మండలి నుండి కేటాయించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. అదే విధంగా వర్షాల వలన సీజనల్ వ్యాధులకు కార్మికులు గురవుతున్నారు. కావున బెల్లంపల్లి కాంటా ఏరియా(లేబర్ అడ్డ) వద్ద మెడికల్ క్యాంపులను నిర్వహించి ప్రతి కార్మికునికి వైద్య చికిత్సలు అందించాలని విజ్ఞప్తి చేస్తున్నాము, ఈ విషయంలో బెల్లంపల్లి ఏరియా అసిస్టెంట్ లేబర్ కమిషన్ ఏఎల్ఓ చొరవ చూపించి కార్మికులకు సహాయ సహకారాలను అందించాలని ఏఐటియూసి ప్రధాన కార్యదర్శి ఎల్తూరి శంకర్, గౌరవ అధ్యక్షులు మిట్టపల్లి వెంకటస్వామి, ముఖ్య సలహాదారులు చిప్ప నర్సయ్య, మాణిక్యం ఓ ప్రకటనలో తెలియజేశారు.

## రైతుల పక్షపాతి బీఆర్ఎస్ ప్రభుత్వం

ఖానాపూర్, ప్రభాతవార్త :



బీఆర్ఎస్ పార్టీ నవతరం యువ నాయ కులు, ఖానాపూర్ నియో జక వర్గ లోకల్ నేత బాధవత్ పూర్ణ చందర్ నాయక్ ఖానా పూర్ నియో జకవర్గ పర్య టనలో భాగంగా ఆదివారం సాయ ంత్రం కడెం మండలంలోని దోస్తునగర్ గ్రామంలో పర్య టిస్తూ గ్రామస్తులను కలుసుకున్నారు. ఇటీవల వచ్చిన వరదల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా ఉన్న రైతులతో మాట్లాడుతూ రైతులకు పెట్టుబడి సాయం అందిస్తూ రైతుల కోసం రైతుబంధు, రైతుభీమా లాంటిది దేశమంతా మెచ్చుకునే పథకాలను అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం అని, సీఎం కేసీఆర్ పాలనలో రైతాంగానికి స్వర్ణయుగమని వారితో అన్నారు. గ్రామానికీ సమీపంలో ఉన్న పంట పొలాల్లోకి వెళ్లి రైతులతో కలిసి ఉత్సాహంగా వరినట్లు వేస్తూ యువ నాయకులు తన చిన్ననాటి బాల్యాన్ని గుర్తుకు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు వెంట కడెం మండల బీఆర్ఎస్ నాయకులు, స్తానిక యూత్ నాయకులు, పూర్ణ చందర్ నాయక్, యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను క్రమద్దీకరించేందుకు కృషిచేయాలని వినతి

కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :



అన్ని ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వ సంస్థల్లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించేందుకు (రెగ్యూలరైజేషన్) కృషి చేయాలని కోరుతూ ఆదివారం కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు తెలంగాణ నాన్ గెజిటెడ్ (టీఎన్‌జీఓస్) సెక్రటరి లింగాల రాజశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ ఉద్యోగులతో నిర్వహించే సమావేశానికి తెలంగాణ రాష్ట్ర ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జేఏసి పాల్గొనేందుకు అవకాశం కల్పించి రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ శాఖలు,ప్రభుత్వ సంస్థల్లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరణ(రెగ్యూలరైజేషన్)చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా జేఏసీ ఆధ్వర్యంలో పలు తీర్మాణాలు చేశారు. జిల్లా, మండల, గ్రామ స్థాయి వంటి అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో మూడు సంవత్సరాల కాలపరిమితి పైబడిన ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందరిని రాష్ట్ర ప్రభుత్వం హామీ ప్రకారం వెంటనే రెగ్యూలర్ చేయాలని, మొదటి మూడు సంవత్సరాల కాలపరిమితి లోపు పనిచేస్తున్న నూతన ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ ఏజెన్సీలను రద్దుచేసి ప్రభుత్వమే నేరుగా సమానపనికి సమాన వేతనం వేతనం చెల్లించాలని, ఇప్పటి వరకు రాష్ట్రంలో మరణించిన ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల కుటుంబాలకు రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తూ కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ట్రాన్స్‌ఫర్స్ చేయడం గానీ, తీసివేయడం గానీ చేయకూడదని, హెల్త్‌కార్డులు మంజూరు చేయాలని, పీఆర్‌సి బిస్వాల్ కమిటి సిఫారసు ప్రకారం ప్రతీ ఉద్యోగికి ప్రతీ సంవత్సరం ఇంక్రిమెంట్ కల్పించాలి, రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగుల పీఆర్‌సి 2018 నుండి పెండింగ్‌లో ఉన్న బకాయిలు, జూన్ 3023 నాటికి పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల జీతాలు తక్షణమే చెల్లించాలని తీర్మాణం చేసినటున వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## కుమురంభీం ఆసిఫాబాద్ వార్త



## ప్రతీ గ్రామంలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలి

ఆసిఫాబాద్ రూరల్ , ప్రభాతవార్త :

జిల్లాలోని ప్రతీ గ్రామంలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని సీపీఐఎంఎల్ రెడ్‌స్టార్ పార్టీ జిల్లా కార్యదర్శి గోగర్ల తిరుపతి డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో సైరైన సిబ్బందిని నియమించకపోవడంతో ఆసుపత్రికి వచ్చే రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో విచ్చల విడిగా ఏజెన్సీలను పెట్టి వారికి అర్హత ఉన్నా లేకున్నా కాంట్రాక్టులు అప్పగించి ప్రజల ప్రాణాలతో వైద్యాధికారులు చెలగాటం ఆడుతున్నారని ఆరోపించారు. జిల్లాలో వైద్యాధజకారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే ప్రభుత్వాసుపత్రుల్లో రోగులకు వైద్య అందడం లేదని విమర్శించారు. వర్షాకాలం నేపథ్యంలో ప్రతీ గ్రామంలో సీజన్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో వైద్య సేవలు అందేలా చూడాలని ప్రజా ప్రతినిధులను, వైద్యాధికారులను కోరారు.

## ప్రమాదాల అంచుల్లో సొనాల బైపాస్ రోడ్డు

బోథ్, ప్రభాతవార్త:



మంలంలోని సొనాల గ్రామానికి వెళ్లే బైపాస్ రోడ్డు గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా టీవీటీ పల్లె గ్రామం వద్ద రోడ్డు పక్కననే వరద నీరు ప్రవహించడంతో రోడ్డుకు కురువైపులా ఉన్న మట్టి కొట్టుకుపోవడంతో రోడ్డుపై చీలికలు ఏర్పడి రేపుమాపో కూలిపోవడానికి సిద్దంగా ఉంది. ఆ మార్గంలో ప్రయాణించే వాహనదారులకు ప్రాణాపాయంగా మారింది. రాత్రి వేళలో అది గ్రహించని ప్రయాణించే వాహన దారులు అందులో పడిపోయే అవకాశాలు ఎక్కువ ప్రమాదాలకు తావు లేకుండా అధికారులు ముందు జాగ్రత్తగా చెడిపోయిన రోడ్డుకు ఇరువైపులా గుంతలు ఏర్పడ్డ గుంతలలో మరమ్మతులు చేపట్టాలని అటు గ్రామస్తులు ఇటు వాహనదారులు కోరుకుంటున్నారు.

## నష్టపోయిన రైతులకు అండగా ఉంటాం

కోనరావుపేట,ప్రభాతవార్త

వాగు ఉధృతి నష్టపోయిన రైతులకు అండగా ఉంటామని కరీంనగర్ చల్మెడ వైద్య,విజ్ఞాన సంస్థల అధినేత చల్మెడ లక్ష్మినరసింహారావు అన్నారు. ఆదివారం కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామంలో వాగు ఉధృతితో నష్ట పోయిన పంట పొలాలను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆధైర్యాన్ని కొల్పోవద్దని,తాము అండగా ఉంటామన్నారు. పంట నష్ట వివరాలను ఐటీ మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకవెళ్లి, బాధిత రైతులు పరిహారం అందించేలా తాను శాయశక్తులా కృషి చేస్తామన్నారు. ఆయన వెంట వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ ప్రభాకర్‌రావు, మాజీ సర్పంచ్ లక్ష్మన్ తదితరులు ఉన్నారు.

## శ్రీ అభయాంజనేయ, శ్రీ సిద్ధి వినాయక ఆలయానికి ప్రసాద సామాగ్రి అందజేత

కాగజ్‌నగర్ , ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ పట్టణంలోని త్రిశూల్ పహాడ్ నందు గల శ్రీ అభయాంజనేయ మరియు శ్రీ సిద్ది వినాయక ఆలయాలను ఆదివారం భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ డాక్టర్ కొత్తపల్లి అనిత దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొన్ని సంవత్సరాలుగా ఆలయాలలో పూజారిగా ఉంటున్న రజ్దర్ పాండేకి ప్రసాద సామాగ్రి మరియు గ్యాస్ సిలిండ్ బహుకరిచి ఆశీర్వచనాలు తీసుకున్నారు. వీరితో పాటు జిల్లా కోశాధికరాఇ అరుణ్‌లోయ, జగదీశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా పడి ఉన్న విద్యుత్ స్తంభం

నేరడిగొండ, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని కుంటల జలపాతం ప్రాంతానికి వెళ్లే రహదారి పక్కనున్న పొలంలో విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా వంగిపోయింది. ఇంకా కొంచెం అంగినట్లయితే తీగలు తెగి పొలంలో పడే అవకాశాలున్నాయి. అలా తెగిపడ్డట్టయితే పొలంలోకి వెళ్లే వారికి ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయని, ఆ పొలం యొక్క యజమాని గాజుల సాయి తెలిపారు. నేరడిగొండ మండలం విద్యుత్ అధికారి నాగేంద్రకు సమాచారం అందించామని తెలిపారు. కానీ ఎటువంటి స్పందన లేదని వాపోతున్నారు. దయచేసి ఎటువంటి ప్రమాదం జరగక ముందే ఈ స్తంభాన్ని సరి చేసి విద్యుత్ తీగలు సరి చేయాలని వేడుకున్నారు.

## కిషన్ రెడ్డి పై హరీష్ వ్యాఖ్యలు అర్ధరహితం

మల్యాల, ప్రభాత వార్త:

కేంద్ర సహాయమంత్రి, రాష్ట్ర బిజెపి అధ్యక్షులు కిషన్ రెడ్డిని మాజీ సిఎం కిరణ్ కుమార్ రెడ్డి శిష్యుడని, నమ్మితే తెలంగాణను కుదవ పెడతారని రాష్ట్ర వైద్య ఆరోగ్య మంత్రి హరీష్ రావు చేసిన వ్యాఖ్యలు అర్ధరహితమని మల్యాల మండల బిజెపి అధ్యక్షులు నేరేళ్ళ శ్రవణ్ రెడ్డి విమర్శించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.... కేసీఆర్ సమైక్యవాదని అందుకే తెలుగుదేశం వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ ఎన్‌టిఆర్ శిష్యుడని అందుకే ఎన్‌టిఆర్ పేరు తన కొడుకు ఐటి మంత్రి తారకరామారావు అని పెట్టారని ఎద్దేవా చేశారు.

## మాలీ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఆత్మీక సన్మానం

కాగజ్‌నగర్ , ప్రభాతవార్త :



బీసి సమాజ్ ఆధ్వర్యంలో బీసి ఎన్నికల నిర్వహణ కమిటి చైర్మన్‌గా ఈటెల రాజేందర్ నియమితులైన సందర్భంగా 130కి పైగా బీసి ఎంబీసి కుల సంఘాలతో హైదరాబాద్, నాగోల్‌లో ఈటెల రాజేందర్‌కు ఆత్మీక సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ మాలీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లెండుగురె శ్యామ్‌రావు ఆధ్వర్యంలో కాగజ్‌నగర్ నుండి ప్రత్యేక వాహనాల్లో బయల్దేరి వెళ్లి సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. బీజేపి ఎన్నికల నిర్వహణ చైర్మన్‌గా ఎన్నికైన సందర్భంగా మాలీ సంఘం ఆధ్వర్యంలో ఆయనకు ఆత్మీయ సన్మానం చేసినట్లు వారు తెలిపారు.

## 103వ ఎపిసోడ్ మన్‌కి బాత్ వీక్షించిన బీజేపి జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్

కాగజ్‌నగర్, ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ 103వ ఎపిసోడ్ మన్‌కి బాత్ లైవ్ కార్యక్రమాన్ని భాజపా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ బీజేపి నాయకులు, కార్యకర్తలతో కలిసి వీక్షించారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షుడు శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి అరుణ్‌లోయ, పట్టణ ప్రధాన కార్యదర్శి చేరాల శ్రీనివాస్, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పరేపల్లి రాణి, గురువేందర్, ఉల్లెంగుల వరి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు బోరెం శంకర్, కొంగ సుదర్శన్, బీజేపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో రోగులకు అన్నదానం

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :



లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘట్టమనేని బాబురావు జన్మదినాన్ని పురస్కరించుకుని ఆసిఫాబాద్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రోగులకు అన్నదానం నిర్వమించారు. ఆదివారం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సివిల్ ఆసుపత్రిలో రోగులకు హంగర్ రిలీఫ్ కార్యక్రమంలో భాగంగా నిర్వమించిన అన్నదాన కార్యక్రమంలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులు, వారి సహాయకులు పాల్గొన్నారు. ఈ అన్నదాన కార్యక్రమంలో లైయన్స్‌క్లబ్ అధ్యక్షుడు ఉబేద్‌బిన్ యాయ, కార్యదర్శి పుల్లూరి శంకర్, డైరెక్టర్లు నాంపల్లి శంకర్, వెంకటరమణారెడ్డి, కోట వెంకన్న, పీఆర్‌ఓ ధర్మపురి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబురావు జన్మదిన వేడుకలు

మల్లాపూర్ - ప్రభాతవార్త :



లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘట్టమనేని బాబురావు పుట్టినరోజు సందర్భంగా మల్లాపూర్ లయన్స్‌క్లబ్ ఆధ్యక్షుడు కనుక సంజీవ్ ఆధ్వర్యంలో ఆదివారం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద ఆటో డ్రైవర్లకు బిర్యానీ ప్యాకెట్లను పంపిణీ చేశారు. అక్కడే లయన్స్‌క్లబ్ రిజియన్ కార్యదర్శి రుద్ర రాంప్రసాద్, సభ్యులు క్యాతం సురేష్‌రెడ్డి, కనుక నరేష్, పుప్పాల మహేష్, శివరాత్రి నర్సయ్య, అటో డ్రైవర్లు శివరాత్రి నర్సయ్య, కుంట రాజు, ఉయ్యాల లక్ష్మణ్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఆగష్టు 13న పద్మశాలి రాజకీయ యుద్ధభేరి

మల్లాపూర్ - ప్రభాతవార్త :

రాజ్యాధికార సాధన కోసం తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆగష్టు 13న కోరుట్ల పద్మశాలి రాజకీయ యుద్ధభేరి సభ నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం మల్లాపూర్ మండలాధ్యక్షుడు అయ్యేరి దశరథం అధ్యక్షతన మల్లాపూర్‌లోని వెంకటేశ్వర దేవాలయ కళ్యాణ మండపంలో పద్మశాలి రాజకీయ యుద్ధభేరి సన్నాహక సమావేశం నిర్వహించి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్, సాంబారి ప్రభాకర్, గడ్డం మధులు



మాట్లాడుతూ రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్క పద్మశాలి కుల సభ్యుడు ఈ యుద్ధభేరికి తరలివచ్చి మానవహక్కులకై పోరాడాలని, మన ఓటు బ్యాంకు శక్తిని ప్రదర్శించాలని కోరారు. అన్ని రాజకీయ పార్టీలు పద్మశాలీలకు సీట్లు, టికెట్లు కేటాయించేలా రాజ్యాధికార సాధన కోసం పద్మశాలీలు సంఘటితంగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘ నాయకులు జక్కని కుందన్, గాజంగి సుదర్శన్, సిరిపురం రవీంధర్, పెంబి మహేంధర్, రుద్ర రాంప్రసాద్, మోర సతీస్, ఆయా గ్రామాల పద్మశాలి సంఘ అధ్యక్షులు, కుల సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక ఉప ముఖ్యమంత్రిని కలిసిన యూత్ కాంగ్రెస్ నాయకులు

చందుర్తి, ప్రభాతవార్త.



బెంగళూరులో జరుగుతున్న జాతీయ యువజన కాంగ్రెస్ సమ్మేళనంలో పాల్గొన్న కర్ణాటక ఉప ముఖ్యమంత్రి, కెపిసిసి అధ్యక్షులు డి.కె.శివకుమార్‌ను యూత్ కాంగ్రెస్ వేములవాడ నియోజక వర్గ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కౌడగని వెంకటేష్‌లు బెంగళూర్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శివ కుమార్‌కు ధర్మపురి శ్రీనివాస్ పుష్పగుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు.

## హుండీ ఎత్తుకెళ్ళిన గుర్తు తెలియని వ్యక్తులు

శంకరపట్నం, ప్రభాత వార్త:

గుడి తాళాలు పగలగొట్టి హుండీ ఎత్తుకెళ్ళిన సంఘటన శంకరపట్నం మండల కేంద్రంలో జరిగింది. వివరాల ప్రకారం.... శంకరపట్నం మండలం తాడికల్ గ్రామంలో కరీంనగర్ - వరంగల్ హైవే పైన ఉన్నటువంటి పెద్దమ్మ గుడిలో శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు గుడికి వేసిన తాళం హుండీకి వేసిన తాళం పగలగొట్టి హుండీలో ఉన్న డబ్బులను దోచుకెళ్ళిన్నట్లు గ్రామ సర్పంచ్ తెలిపారు. వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో సర్పంచ్ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

# తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

**-కాంగ్రెస్‌లో పెరిగిపోతున్న చేరికలు**
**-కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు**

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కెసిఆర్ పాలనలో ప్రజలు విసిగిపోయారాని అందుకే కాంగ్రెస్‌లో చేరికలు పెరిగిపోతున్నాయని కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు తెలిపారు. ఆదివారం పట్టణంలోని ఇందిరానగర్‌కు చెందిన పలువురు సోమిడి శివ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరగా వారికి జువ్వాడి నర్సింగరావు కండువ కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. ఈమేరకు కాంగ్రెస్ పార్టీ జెండాను జువ్వాడి ఆవిష్కరించారు. అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకానున్నట్లు ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కెసిఆర్‌ని నమ్మి ఓట్లు వేస్తే ప్రజలను నట్టేట ముంచాడాని వారి కుటుంబ స్వలాభం కొరకు మాత్రమే సిఎంగా కెసిఆర్ పనిచేస్తున్నారే తప్ప ప్రజల సంక్షేమం కోసం కాదన్నారు. ఇటీవల అకాల భారీ వర్షాల వలన రాష్ట్రం అతలాకుతలాం అయితే సిఎం కెసిఆర్ మాత్రం ఫాంహాజ్ విడిచి బయటకు రాకపోవడం అర్థం కావడం లేదని అంతేగాకుండా ప్రజల గురించి పక్కన పెట్టి మహారాష్ట్ర రాజకీయాల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. సిఎం కెసిఆర్ ఇచ్చిన హామీలు పేపర్‌కు మాత్రమే పరిమితమయ్యాయి ఆచరణకు నోచుకోలేదని తెలిపారు. దళితబంధు రాష్ట్రంలో ఎంతమందికి ఇచ్చారో తెలపాలని దళితబంధుకేవలం నియోజకవర్గంలోని ఎమ్మెల్యే అనుచరులకు మాత్రమే మంజూరు చేశారాని కానీ అసలు దళితులెవరికి దళిత బంధు రాకపోవడం బాధాకరమన్నారు. కెజిటు పిజి ఉచిత విద్య, దళితులకు మూడెకరాల భూమి, నిరుద్యోగ భృతి, పేద ప్రజల గృహ నిర్మాణానికి ఐదు లక్షల సహాయం, డబుల్ బెడ్ రూం ఇళ్ళు, జర్నలిస్టులకు ఇళ్ళు, రైతులకు ఋణమాఫీ, రైతులకు ఉచిత ఎరువులు పంపిణీ ఇలా చెప్పుకుంటు పోతే సిఎం ఇచ్చిన హామీలన్ని విస్మరించారాన్నారు. అకాల వర్షాలకు రైతులు వేల ఎకరాల్లో నష్టపోతే నష్టపరిహారం కోసం ఇప్పటివరకు ఎలాంటి గైడ్‌లైన్స్ ఇవ్వలేదని అసలు రైతులకు నష్టపరిహారం ఇస్తారా లేదా అని ప్రశ్నించారు. కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావుకి ఓట్లు వేసి గెలిపిస్తే ఆయనేమో నియోజకవర్గ ప్రజలను, రైతులను గాలికోదిలేసారే తప్ప అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను, పంటపొలాలను ఒక్కసారి కూడా పరిశీలించలేదన్నారు. రైతులు ఎవరూ అధైర్యపడవద్దని రాష్ట్రంలో త్వరలో రాబోయేది రైతు ప్రభుత్వంమని అంటే కాంగ్రెస్ ప్రభుత్వమని రైతులకు కాంగ్రెస్ ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం, నాయకులు అల్లూరి మహేంధర్‌రెడ్డి, అంజిరెడ్డి, అందె మారుతి, అబ్దుల్ హఫీజ్, ఎండి ముఖిమ్, బెజ్జారపు శ్రీనివాస్, నరేష్, సురేష్, జెట్టి లక్ష్మణ్, వెంకటేష్, బొడ్ల ఆనంద్ పాల్గొన్నారు.

## పద్యకవి వెంకట్‌కు జాతీయ త్రిభాషా శతావధాన సాహిత్య పృచ్ఛక సన్మాన పురస్కారం

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



ప్రముఖ పద్య కవి, వ్యాఖ్యాత, మల్లినాథసూరి కళాపీఠ జాతీయ కార్యనిర్వహక అధ్యక్షుడు, మెట్‌పల్లి మండలంలోని పెద్దాపూర్ క్యాంపు తెలంగాణ రాష్ట్ర గురుకుల బాలుర విద్యాలయం జూనియర్ కళాశాలకు చెందిన సంస్కృతోపన్యాసకులు బి.వెంకట్ జాతీయ త్రిభాషా శతావధాన సాహిత్య పృచ్ఛక సన్మాన పురస్కారం మును సప్తఖండ అవధాన సార్వభౌమ బిరుదాంకితులు, శ్రీపణవ పీఠం అధిపతి, బ్రహ్మశ్రీ వద్దపర్తి పద్మాకర్, సహస్రావధాని కోట వెంకటలక్ష్మి నృసింహం, రాష్ట్రపతి అవార్డు గ్రహీత డా.మద్దూరి సుబ్రహ్మణ్యం సత్యనారాయ, దర్శనం మాస పత్రిక సంపాకులు మారుమాములు దత్తాత్రేయ శర్మ, నిర్వహకులు పోచనపెద్ది సుబ్రహ్మణ్యంచేతుల మీదుగా అందుకున్నారు. కర్ణాటక రాష్ట్రం, బెంగుళూరులోని శంకరపురం శ్రీ శృంగేరి శంకరమఠము, శ్రీ భారతి తీర్థ సమావేశంలో 28,29,30 తేదిలలో బెంగుళూరు శంకరమఠం, బడి-గుడి ఆధ్వర్యంలో జరిగిన త్రిభాషా మహా మహాస్రవధాని బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్‌కి 17వ త్రిభాషా శతావధానంలో బి.వెంకట్ ఈ పురస్కారంను స్వీకరించారు. భారతదేశంలోని వివిధ ప్రాంతాల నుండి వంద మంది పృచ్ఛకుల్లో వెంకట్ ఒకరు. ఆయన నమస్యాపురణం, దత్తపది, ఆశువు, అవధాన సాహిత్య ప్రక్రియల్లో అవధానిని ప్రశ్నించారు. భారతీయ సంస్కృతి వైభవం, సమాజమునకు మానవీయ మూల్యాలు, సమాజం-చైతన్యవంతం అనే అంశాలపై అవధానిని ప్రశ్నించగా సహస్రవధాని వద్దిపర్తి పద్మాకర సరిఐన సమాధాన పద్యాలను అలవోకగా చెప్పారాని వెంకట్ తెలిపారు. కాగా గురుకుల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విద్యాసాగర్, అధ్యాపక బృందం, కవులు, కళాకారులు వెంకట్‌ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన వోరగంటి ఆనంద్

మానకొండూర్, ప్రభాతవార్త :

మానకొండూర్ మండల కేంద్రానికి చెందిన గ్రామపంచాయతీ కార్మికుడు ఆరెపల్లి పోచయ్య ఇటీవల గుండెపోటుతో మృతిచెందాడు. ఆదివారం రాష్ట్ర ఆహార భద్రతా కమీషన సభ్యుడు వోరగంటి ఆనంద్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకుడు కొండ్ర సంపత్, రజక సంఘ రాష్ట్ర అధ్యక్షుడు పూసల సంపత్‌కుమార్, తాటిపెల్లి అంజయ్య, వోరగంటి యువసేన నాయకులు పాల్గొన్నారు.

## బుద్దార్తి బుచ్చయ్య నుసన్మానించిన ఎంపిపి

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి మండలంలోని రామయ్యపల్లె మాజీ సర్పంచ్ బుద్దార్తి బుచ్చయ్య రైతుల భాధలను కష్టాలను, చేసిన అప్పులను తీర్చలేక రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై నేటి సమాజానికి అద్దం పట్టేలా యూట్యూబ్ ఛానల్ ద్వారా లఘు చిత్రాన్ని తానే స్వయంగా రైతు వేషంలో నటిస్తూ అద్భుతమైన షార్ట్ ఫిలింలో అందించారు. ఈ సంధర్భంగా రాష్ట్రంలో ఉత్తమ అవార్డు రావడాన్ని పురస్కరించుకోని తమ సహచర విద్యార్థి బాల్య స్నేహితులు కన్నూరి శ్రీశైలం మరియు రామగిరి ఎంపిపి ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ ఆద్వర్యంలో రామయ్యపల్లె గ్రామ ప్రజల మద్య ఘనంగా సన్మానించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ గతంలో గ్రామం నుండి సర్పంచ్ గా సేవలందించి ఉత్తమ గ్రామ పంచాయతీగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే తీర్చి దిద్దిన బుచ్చయ్య పటేల్ కు ఇలాంటి అరుదైన గౌరవం దక్కినందుకు హర్షం వ్యక్తం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసి వనం రాంచెందర్, అర్చకులు మురళీదర్ రావు, కన్నూరి మల్లేష్, ఎదునూరి శ్రీనివాస్, దేవునూరి ఓదెలు, అద్దూరి మల్లయ్య, గట్టయ్య, మల్యాల శేఖర్, శీలం రాజయ్య, మాటేటి శ్రీనివాస్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్న ముల్కనూర్ మోడల్ స్కూల్లో 6వ తరగతిలో మిగిలిన సీట్లకు ప్రవేశపరీక్ష

**-ప్రిన్సిపాల్ కొడిమ్యాల శ్రీనివాస్**

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ మోడల్ స్కూల్లో 2023-24 విద్యా సంవత్సరానికి గాను నిర్వహించిన ఆన్‌లైన్ 6వ తరగతి ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు జాయిన్ అయినప్పటికి ఇంకా మిగిలి ఉన్న సీట్ల కోసం మరోసారి 6వ తరగతికి ప్రవేశ పరీక్ష ఆగష్టు 3వ తేదీన ఉదయం 11గంటల నుండి 12గంటల వరకు మోడల్ స్కూల్లోనే పరీక్ష నిర్వహణ ఉంటుందని ప్రిన్సిపాల్ కొడిమ్యాల శ్రీనివాస్ తెలుపుతున్నారు. మండలంలోని 17 గ్రామాలకు చెందిన విద్యార్థులు మాత్రమే ఈ 6వ తరగతి ప్రవేశ పరీక్ష రాయుటకు అర్హులని అంటున్నారు. అన్‌లైన్ ధరఖాస్తులు కాకుండా నేరుగా ప్రవేశ పరీక్ష రాయవచ్చుని, పూర్తి వివరాలు పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు తెలియజేయబడునని, ఇట్టి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరుతున్నారు.

# సోషల్ మీడియా వేదికగా వ్యక్తిగత దూషణలకు పాల్పడితే కఠిన చర్యలు

**- పోస్ట్ చేసిన వ్యక్తితోపాటు గ్రూప్ అడ్మిన్‌పై కూడా కేసు**

**- సైబర్ నేరాల పట్ల ప్రతీ ఒక్కరికి అవగాహన అవసరం**

**- గోదావరిఖని ఎసిపి తుల శ్రీనివాస రావు**

ముత్తారం, ప్రభాతవార్త.

సోషల్ మీడియా వేదికగా ఎవరైనా వ్యక్తిగత దూషణలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని గోదావరిఖని ఎసిపి తుల శ్రీనివాస రావు హెచ్చరించారు. ఆదివారం ముత్తారం పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన అనంతరం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడారు. ఇటీవల కాలంలో సోషల్ మీడియా వేదికగా విమర్శలు, అసత్యపు ప్రచారాలు, వ్యక్తిగత దూషణలకు పాల్పడుతున్నారని అన్నారు. అంతేగాకుండా రెండు వర్గాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా సోషల్ మీడియా మాధ్యమాల్లో పోస్టులు పెడుతున్నారని, దీని వల్ల శాంతి భద్రతలకు విఘాతం కలిగే అవకా శాలున్నాయని అన్నారు. శాంతి భద్రతలకు ఎవరైనా విఘాతం కలిగిస్తే ఊరుకునేది లేదని, ఎంతటి వారైనా చర్యలు తప్పవని హెచ్చరించారు. రెండు వర్గాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేసిన, పోస్టులు పోస్టులు పెట్టిన పోస్టలు పెట్టిన వ్యక్తితోపాటు ఆ గ్రూప్ అడ్మిన్‌పై కూడా తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అవసరమైతే వారిపై కేసు కూడా నమోదు చేస్తామని అన్నారు. అదేవిధంగా సైబర్ నేరాల పట్ల ప్రతీ ఒక్కరి అవగాహన అవసరమని, సైబర్ నేరాలు జరిగే తీరును మనం అర్థం చేసుకున్నప్పుడే వాటి భారిన పడకుండా జాగ్రత్త పడవచ్చని ఆయన సూచించారు. అసాంఘిక కార్యకాలపాలపై పోలీసుల నిఘా ఎల్లప్పుడూ ఉంటుందని, ఎవరికైనా సమా చారం తెలిస్తే వెంటనే స్థానిక పోలీసులకు అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని, అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతామని అన్నారు. ఆయనతోపాటు మంథని సిఐ గడిగొప్పుల సతీష్, ఎస్ఐ ఎ.మధుసూదన్ రావు ఉన్నారు.



# ముత్తారం పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన గోదావరిఖని ఎసిపి

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం పోలీస్ స్టేషన్‌ను గోదావరిఖని ఎసిపి తుల శ్రీనివాస రావు ఆదివారం తనిఖీ చేశారు. ముందుగా పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసరాలను ఆయన పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలు ఆహ్లాదకరంగా ఉండేలా మొక్కలను విరివిగా పెంచాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లోని సిబ్బంది వివరాలను, విధులను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్‌లోని రికార్డులను ఆయన పరిశీలించారు. విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా సిబ్బందికి ఆయన సూచించారు. పోలీస్ స్టేషన్‌లోని గదులను క్షుణ్ణంగా పరిశీలించి, పోలీసులకు పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ వచ్చే ఫిర్యాదుదారుల పట్ల మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని సూచించారు. అనంతరం పోలీస్ సిబ్బందితో కొంత సేపు మాట్లాడారు. ఎసిపి వెంట మంథని సిఐ గడిగొప్పుల సతీష్, ముత్తారం ఎస్ఐ మధుసూదన్ రావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# 12వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

**- గెలుపే లక్ష్యంగా ముందుకు పోదాం**

**- కండువాలు కప్పి ఆహ్వానించిన రాజ్‌ఠాకూర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 12వ డివిజన్‌లోని టిఆర్ఎస్-బిఆర్ఎస్ పార్టీ, భాజాపాకు చెందిన పార్టీల నుంచి వందలాది మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. నూతనంగా పార్టీలో చేరిన వారిని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ రానున్న కాలంలో రామగుండం నుంచి కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా స్థానిక 12వ డివిజన్ పరిధిలోని గోదావరిఖని విఠల్ నగర్ ప్రాంత వాసులు కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు కుంట సది ఆధ్వర్యంలో దాదాపు 200 మందికి పైగా పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి, శుభాకాంక్షలు తెలిపారు. రామగుండం నియోజక వర్గంలో అవినీతిమయమైన బిఆర్ఎస్ పాలనతో విసిగిపోయి, తెలంగాణ రాష్ట్ర ప్రదాత సోనియా గాంధీ రుణం తీర్చుకునేందుకు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో రామగుండంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడానికి ప్రతీ ఒక్కరూ కీషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మహంకాళి స్వామి, గట్ల రమేష్, పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, ఎస్సీ సెల్, బిసి సెల్, మైనారిటీ, మహిళ, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ నాయకులతోపాటు సోషల్ మీడియా వారియర్స్ పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ కార్మికుల ధర్నా, రాస్తారోకో

చందుర్తి, ప్రభాతవార్త.



తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించచాలని కోరుతూ చందుర్తి మండల కేంద్రంలో చందుర్తి, రుద్రంగి మండలాల గ్రామ పంచాయతీ కార్మికులు చేపడుతున్న దీక్షలు ఆదివారంతో 25వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా మండల కేంద్రంలో రాస్తారోకో, ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షులు మల్యాల నర్సయ్య మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు నెలకు 19వేల రూపాయల వేతనం ఇవ్వాలని, అర్హులైన కారోబార్లను జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా నియమించాలని, గత 25 రోజులుగా సమ్మె కొనసాగుతున్న ప్రభుత్వం స్పందించడం లేదని, తమ డిమాండ్లను నెరవేర్చే వరకు ధర్నాలు, రాస్తారోకోలు, ఆందోళనలను కొనసాగిస్తామని తెలిపారు. ఎస్ఐ అశోక్ ఆందోళనను విరమింప చేయించారు. ఈ కార్యక్రమంలో చందుర్తి అధ్యక్షులు మామిడి నరేష్, ఉపాధ్యక్షులు వాసం కిరణ్ కుమార్, పోతు రాజేశం, ఇల్లందుల తిరుపతి, గంధం ప్రదీప్, కొమ్ము చరణ్, గంగజల, లచ్చువ్వ, లలిత, లక్ష్మి, పోచమ్మ, రాము, లత తదితరులున్నారు.

# రామగుండం ఎమ్మెల్యే పరామర్శ

గోదావరిఖని, ప్రభాతవార్త.



రోడ్డు ప్రమాదంలో గాయపడి కరీంనగర్‌లోని రేనే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బిఆర్ఎస్ పార్టీ మైనారిటీ నాయకుడు ఎండి.హాఫీజుద్దీన్ కుమారుడు అజారుద్దీన్‌ను రామగుండం ఎమ్మెల్యే, బిఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడుకోరుకంటి చందర్ ఆదివారం పరామర్శించారు. డాక్టర్ బంగారి స్వామితో మాట్లాడి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అజారుద్దీన్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లతో ఎమ్మెల్యే మాట్లాడారు.

# వర్షాలకు దెబ్బతిన్న రహదారులకు మరమ్మత్తులు చేపట్టాలి

చందుర్తి, ప్రభాతవార్త.

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు చందుర్తి మండలంలో దెబ్బ తిన్న రహదారులకు వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని చందుర్తి జడ్పిటిసి సభ్యులు నాగం కుమార్ అన్నారు. చందుర్తి మండలంలోని ఎన్గల్ గ్రామంలో భారీ వర్షానికి కొట్టుకుపోయిన రహదారిని స్థానిక నాయకులతో కలిసి ఆయన ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారీ వర్షాలకు చందుర్తి మండలంలో దెబ్బతిన్న ఎన్గల్, సనుగుల, జోగాపూర్, బండపల్లి రహదారుల మరమ్మత్తులకు వెంటనే నిధులు మంజూరు చేయాలని అన్నారు. గత సంవత్సరం కురిసిన ఈ రహదారులు దెబ్బ తినగా, తాత్కలికంగా మరమ్మత్తులు చేపట్టి చేతులు దులుపుకున్నారని అన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో వర్షాలు పడ్డ మరుసటి రోజే యుద్ధ ప్రాతిపదికన నిధులు మంజూరు చేసి పనులు చేపట్టే వారని, ఇప్పుడు వారం రోజులైనా పనులు ప్రారంభం కావడం లేదని అన్నారు. బంగారు తెలంగాణలో నిధుల కొరత నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జోగాపూర్ ఎంపిటిసి మ్యాకల గణేష్, మాజీ ఉప సర ్పంచ్ గసిగంటి ప్రభాకర్, నాయకులు విజయేందర్, ప్రణయ్, వసంత్ కుమార్, ధర్మపురి శ్రీనివాస్, సంతపూరి బాలక్రిష్ణా రెడ్డి, బోరుగాయ రెడ్డి తదితరులున్నారు.

# సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా తాటి మల్లిఖార్జున్

**హర్షం వ్యక్తం చేసిన నాగెపల్లి ప్రజలు**

రామగిరి-ప్రభాతవార్త



పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మున్సిపల్ నూతన కమిషనర్ గా రామగిరి మండలం నాగెపల్లి గ్రామానికి చెందిన తాటి మల్లిఖార్జున్ ను నియమిస్తున్నట్లు ప్రభుత్వ కార్యదర్శి అరవింద్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్ సెక్రటేరియట్ లో విధులు నిర్వహిస్తు పదోన్నతి పొందిన తాటి మల్లిఖార్జున్ ను సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ గా బదిలీ చేయడంతో రామగిరి మండలంలోని నాగెపలి ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. పలువూరికి ఆదర్శంగా నిలుస్తూ రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించి నాగెపల్లి గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఈసంధర్భంగా గ్రామ ప్రజలు కోరారు.

# 41వ డివిజన్‌లో సమావేశం

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం కార్పొరేషన్ 41వ డివిజన్‌లో డాబర్ రమేష్ ఆధ్వర్యంలో డివిజన్ పెద్దల సమా టవేశం ఆదివారం జరిగింది. రానున్న ఎన్నికల్లో రామగుండం ఎమ్మెల్యేగా కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌కు పూర్తిగా మద్ధతు తెలిపేందుకు వారుసమావేశం అయ్యారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు కాల్వ లింగస్వామి, ఎం.రవికుమార్, డివిజన్ కార్పొరేటర్ గాదం విజయానంద్, అజయ్, పెద్దలు శ్రీనివాస్, రవి, సత్యనారాయణ తదితరులున్నారు.

# నిరుపేదకు నిత్యవసర వస్తువుల పంపిణీ

చందుర్తి, ప్రభాతవార్త.



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు చందుర్తి మండల కేంద్రానికి చెందిన నక్క పోచవ్వ అనే వృద్ధురాలి ఇల్లు కూలిపోగా, ఈ విషయం తెలుసుకున్న మన ఆపద్బాంధవు ఫౌండేషన్ సభ్యులు నిరుపేద వృద్ధురాలికి 25 కిలోల బియ్యం నెలకు సరిపడా 14 రకాల నిత్యవసర సరుకులు ఆదివారం పంపిణీ చేశారు. ఫౌండేషన్ చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాలను గ్రామస్తులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మన ఆపద్బాంధవులు ఫౌండేషన్ బాధ్యులు సతీష్, తిరుపతి, చందుర్తి ఉప సర్పంచ్ చిర్రం తిరుపతి, నాయకులు సిరికొండ శ్రీనివాస్, సాగర్ పాల్గొన్నారు.

# శ్రీచెన్నకేశవనాథ ఆలయంలో జిల్లా జడ్జీ పూజలు

రాయికల్, ప్రభాతవార్త

పట్టణంలోని ప్రసిద్ధ దేవాలయం శ్రీచెన్నకేశవనాథ పంచముఖ లింగేశ్వర సూర్యనారాయణ స్వామి ఆలయంను జగిత్యాల జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి జి.నీలిమ ఆదివారం దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా, అర్చకులు ఆలయ పక్షాన ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు సదాశివరెడ్డి, కోశాధికారి చౌడారపు లక్ష్మీనారాయణ, కార్యవర్గ సభ్యులు మేకల ఆనందం పాల్గొన్నారు.

# రైతులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలి

**- మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి**

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



నిర్మల్ నియోజకవర్గంలో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని వారికి తక్షణమే పంటనష్టపరిహారం చెల్లించాలని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. గత 9 సంవత్సరాలుగా ఏ ఒక్క రైతుకు కూడా పంట నష్ట పరిహారం అందించలేదని, మంత్రి ఇంద్ర కరణ్‌రెడ్డికి ప్రజలకంటే సొంత రాజకీయ ప్రయోజనాలే ముఖ్యమని మండిపడ్డారు. నష్టపోయిన రైతులను పరామర్శించాల్సింది పోయి పార్టీ కార్యక్రమాలు, సమావేశాలు నిర్వహించడం సిగ్గుచేటని, ఒకవైపు నిర్మల్ పట్టణం సుందరీకరణ పేరుతో నాళాలు ధ్వంసం చేసి వాటిపైనే ఫుట్‌పాత్‌లు నిర్మించి పట్టణాన్ని విధ్వంసం చేశారన్నారు. ఇక్కడ చిన్నపాటి వర్షానికి పట్టణం మునిగిపోవడం పాలకుల నిర్లక్ష్య వైఖరికి నిదర్శనం అని దుయ్యబట్టారు. కాళేశ్వరం పేరుతో లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేసిన కేసీఆర్ ప్రభుత్వానికి నిర్మల్ జిల్లాలోని కడెం, స్వర్ణ ప్రాజెక్టులు మాత్రం కనబడడం లేదా, ఈ ప్రాజెక్టులకు గత సంవత్సరం చేయాల్సిన మరమ్మత్తులు నేఆటికి నిధులు మంజూరు చేయకపోవడం సరికాదని, కాళేశ్వరం ప్రాజెక్టులోని 27,28 ప్యాకేజీ నిర్మాణ పనులు ఇంత ఆలస్యంగా జరగడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి చెప్పాలని, కమీషన్లకోసం కాంట్రాక్టర్లతో కుమ్మక్కై 9 సంవత్సరాలు గడు స్తున్నా ప్రాజెక్టు పనులు పూర్తి కాకుండా ఇప్పటికీ ఒక్క ఎకరానికి కూడా నీరు అందించ కపోవడం ఈ అవినీతి ప్రభుత్వ వైఖరికి నిదర్శనమని మండిపడ్డారు. పంట నష్టపోయిన రైతులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనియెడల బీజేపీ ఆధ్వ ర్యంలో పెద్ద ఎత్తున ధర్నా కార్య క్రమం చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ఇంచార్జి రావుల రాంనాథ్, ఆదిలాబాద్ పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్న గారి భూమయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శులు మెడిసెమ్మ రాజు, సామ రాజేశ్వ ర్‌రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు వొడిసెల అర్జున్, నాయకులు నారాయణరెడ్డి, బాపురెడ్డి, జిల్లా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డితో డా.కిరణ్ భేటి

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డితో ముధోల్ నియోజకవర్గం డాక్టర్ కిరణ్ ఫౌండేషన్ చైర్మెన్ డాక్టర్ కిరణ్ కుమార్ ఆదివారం హైదరా బాద్‌లో భేటీ అయ్యారు. నిర్మల్ కాంగ్రెస్ నేత శ్రీహరిరావుతో కలిసి సమావేశ మయ్యారు. కుభీర్ మండలం నిగ్వా గ్రామానికి చెందిన కిరణ్ తన ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత కొంత కాలంగా ముధోల్ నియోజక వర్గంలో విస్తృతంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నారు. కాంగ్రెస్‌లో వచ్చే ఎన్ని కల్లో బీసీలకే మొదటి ప్రాధాన్యత ఇస్తామని వస్తున్న వార్తల నేపథ్యంలో డాక్టర్ కిరణ్ ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలని నిర్ణయించుకున్నారు. కాంగ్రెస్‌లో చేరి పార్టీ పటిష్టతకుపాటు పడాలని చీఫ్ రేవంత్‌రెడ్డి సూచించినట్లు డాక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు. త్వరలోనే తుది నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో ముధోల్ ప్రజలు అవకాశమిస్తే పోటీ చేసేందుకు సిద్దంగా ఉన్నానని తెలిపారు. ఆయన వెంట పలువురు లీడర్లు ఉన్నారు.

## నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

*ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :*

జిల్లాలో నెలకొన్న వరద పరిస్థితుల కారణంగా ఈనెల 31వ తేదీన నిర్వహించు ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు ఒక ప్రకటనలో తెలిపారు. తదుపి ప్రజావాణి కార్యక్రమం యధాతతంగా నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు, దరఖాస్తు దారులు గమనించి సహకరించాలని కోరారు.

## రైతులు అధైర్యపడవద్దు, అండగా ఉంటా

**- ముధోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి**

*ముధోల్, ప్రభాతవార్త :*



రైతులు అధైర్యపడవద్దని, అండగా ఉంటామని ముధోల్ ఎమ్మెల్యే గడ్డిగారి విఠల్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన ముధోల్‌లో భారీ వర్షాలకు నష్టపోయిన పంట పొలాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవల ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు ముధోల్ నుంచి ధర్మాబాద్ రోడ్డు, బ్రిడ్జి పూర్తిగా కోతకు గురైందన్నారు. అదేవిధంగా సోయా, పత్తి పంటలు పూర్తిగా నీట మునిగిపోయిన తీవ్రంగా నష్టపోయినట్లు తెలిపారు. రోడ్డుకు వారం లోపు మరమ్మత్తులు చేపట్టేవిధంగా చూస్తామని హామీనిచ్చారు. సోమవారం నిర్వహించే క్యాబినెట్ మీటింగ్‌లో మాట్లాడి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామన్నారు. అదేవిధంగా కురిసిన భారీ వర్షానికి సాయి మాధవ్‌నగర్, మహాలక్ష్మి మందిరం నుంచి బస్టాండ్ వ రకు రోడ్లు దెబ్బతిన్నాయని దృష్టికి వచ్చిందన్నారు. వాటిని కూడా త్వరలో మరమ్మత్తులు చేపట్టే విధంగా చూస్తామన్నారు. నష్టపోయిన పంటల వివరాలను సంబంధిత అధికారులతో సర్వేచేయించి నష్టపరిహారం అందేవిధంగా చూస్తామని హామీనిచ్చారు. ఆయన వెంట ఎంపిటిసి సరళ శ్రీనివాస్‌గౌడ్, కో ఆప్షన్ సభ్యుడు మగ్దుమ్, పిఎసిఎస్ డైరెక్టర్ సురేంధర్‌రెడ్డి, వార్డు సభ్యుడు బాబన్న, మాజీ ఎంపిటిసి పోతన్న యాదవ్, నాయకులు సమీవుల్లా ఖాన్, విశ్వంబర్, శంకర్ తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

*వాంకిడి, ప్రభాతవార్త :*

వాంకిడి మండలంలోని ఖిరిడి గ్రామంలో అకాల వర్షాల వల్ల గ్రామంలో ఇళ్లల్లో భారీ వరద నీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న సందర్భంలో జిల్లా జడ్పి చైర్మన్ కోవలక్ష్మి గ్రామాన్ని సందర్శించి పలు సమస్యలు తెలుసుకొని గ్రామ ఒర్రెలను పరిశీలించి బ్రిడ్జిలకు నిధులు మంజూరు చేయాలని ఐటీడీఏ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి చెప్పారు. అదే సందర్భంలో భారీ వర్షాలతో గ్రామానికి చెందిన దుర్గం యశోద ఇల్లు కూలిపోవడంతో ఆ ఇంటిని సందర్శించి తనకి తక్షణ ఆర్థిక సాయం, ఒక రేకుల షెడ్డు ఇస్తామని చెప్పి స్థానిక జడ్పీటిసి అజయ్‌కుమార్, వైస్ ఎంపీపీ రాజ్‌కుమార్, రెవెన్యూ అధికారులకు బాధ్యత అప్పగించి వెళ్లారు. జడ్పి చైర్మన్ ఆదేశాల మేరకు ఆదివారం ఇల్లు కూలిపోయిన దుర్గం యశోద కుటుంబానికి వైస్ ఎంపిపి రాజ్‌కుమార్, మండల రెవెన్యూ అధికారులతో కలిసి ఐదు వే రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. యశోద కుటుంబం జడ్పి చైర్పర్సన్ కోవలక్ష్మికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐఎంఎల్ రెడ్ స్టార్ పార్టీ జిల్లా కార్యదర్శి గోగర్ల తిరుపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు హన్మంతరావు, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెకల కార్తిక్ పాల్గొన్నారు.



## బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లకు చివరి అవకాశం

**-ప్రిన్సిపాల్ ఎమ్.గోపాల్**

*బెల్లంపల్లి, ప్రభాతవార్త*



బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ చేయాలనుకకునే విద్యార్థులకు చిట్ట చివరి అవకాశం కల్పిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎం.గోపాల్ తెలిపారు. డిగ్రీలో ప్రవేశానికి ఇప్పటికే 3 విడతలుగా అడ్మిషన్ల ప్రక్రియ పూర్తయిందని పేర్కొన్నారు. అడ్మిషన్లు పొంద లేని విద్యార్థుల కోసం ప్రభుత్వం మరోక అవకాశాన్ని కల్పించిందని వివరించారు. ఇందులో భాగంగా ఆగస్టు 1వ తేదీ నుంచి డిగ్రీలో ప్రవేశానికి స్పెషల్ ఫేజ్ అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. ఆగస్టు 1 నుంచి 11వ తేదీ వరకు డిగ్రీలో చేరుటకు అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. ఇంటరీమడియట్ పూర్తి చేసిన విద్యార్థులు పదవ తరగతి, ఇంటర్మీడియట్ మొమోలు, బోనఫైడ్ సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు, కులం, ఆదాయం ధ్రువీకరణ పత్రాలు, పాస్‌పోర్ట్‌సైజ్ ఫోటోతో దోస్త్ వెబ్‌సైట్ ద్వారా గాని, కళాశాలలో సంప్రదించి గాని అడ్మిషన్లు పొందగలరని సూచించారు. కళాశాలలో సంప్రదించి గానీ అడ్మిషన్లు పొందగలరని సూచించారు. కళాశాలలో బి.ఏ., సి.బి.సి.ఎస్., బి.ఏ. కంప్యూటర్స్, బీకాం, టాక్సేషన్, బికాం., కంప్యూటర్స్, బిఎస్సి. బి.జెడ్.సి, బి.జెడ్.సి.ఎస్, బి.సి.సి.ఎస్, ఎంపీసీ, ఎంపీసీఎస్, ఎంసిసిఎస్ కోర్సులు తెలుగు, ఇంగ్లీష్ మీడియంలలో అందుబాటులో ఉన్నాయని ప్రిన్సిపాల్ గోపాల్ వివరించారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరాలని పిలుపునిచ్చారు.

## గత్రపల్లె జలపాతం వద్ద పర్యాటకుల సందడి

**-వరద నీటితో జాలువారుతున్న జలపాతం**

**-జలపాతం వద్ద మౌలిక వసతులు కల్పించాలంటున్న పర్యాటకులు**

*నస్పూర్, ప్రభాతవార్త*





ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలతో జిల్లాలోని జలపాతాలు జలకళను సంతరించు కున్నాయి. మంచిర్యాల జిల్లా కేంద్రానికి 23 కిలోమీటర్ల దూరంలో ఉన్న గత్రపల్లె జలపాతానికి ఆదివారం పర్యాటకులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. వరద నీటితో జాలు వారుతున్న జలపాతం చూపరులను ఇట్టే ఆకర్షిస్తుంది. పాల నురగలా జాలువారుతున్న ప్రవాహాన్ని చూసి సందర్శకులు పరవశించిపోతున్నారు. ఇటీవల కురిసన భారీ వర్షాలకు పాఠశాలలకు వరుసగా సెలవులు రావడంతో పలువురు కుటుంబ సభ్యులతో కలిసి గత్రపల్లె జలపాతాన్ని చూటానికి వచ్చారు. యువత, చిన్నారులు జలపాతం వద్ద స్నానాలు చేస్తూ, ప్రకృతి రమణీ యతను చూసి కనువిందు పొందుతున్నారు. పలువురు బంధు మిత్రులతో కలిసి జలపాతం సమీపంలో సహపంక్తి భోజనాలు చేసి, ఆట పాటలతో ఆనందంగా గడిపారు. జలపాతం జలధారలను కెమెరాల్లో బంధిస్తూ, సెల్ఫీలు దిగుతూ మురిసిపోయారు. గత్రపల్లె జలపాతానికి వెళ్లడానికి సరైన రహదారి నిర్మాణం చేపట్టడంతో పాటు జలపాతం వద్ద మౌలిక వసతులు కల్పించి మంచి పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దాలని పర్యాటకులు కోరు తున్నారు.

